పేదల జీవితాల్లో వెలుగు నింపేలా

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు
- దండేపల్లి , హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

దండేపల్లి : ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరుతున్న తాళ్లపేట గ్రామస్తులు

దండేపల్లి, అక్టోబర్ 29 : పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా మ్యానిఫెస్టో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేట, లింగాపూర్ జీపీ పరిధిలోని నాయకపుగూడకు చెందిన 60 మంది కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉస్మాన్‌ఖాన్ ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి గులాబీ జెండా ఎగరాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నజీర్, మంత్రి దేవయ్య, రవి, జాఫర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్‌లో ప్రచారం..

హాజీపూర్, అక్టోబర్ 29 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని గుడిపేట, నంనూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లగిశెట్టి రాజయ్య, బేర పోచయ్య, జడ్పీ కో ఆప్షన్ నయీం పాషా, మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, యువత అధ్యక్షుడు దొమ్మటి బాపు, మాజీ సర్పంచ్ దొమ్మటి లచ్చయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ, గడ్‌పూర్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల చేరిక

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ర్యాలీ, గడ్‌పూర్‌కు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే దివాకర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి : నడిపెల్లి విజిత్‌రావు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 29: గడిచిన తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దివాకర్‌రావును ఆదరించాలని బీఆర్ఎస్ యూత్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో అందరూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఇతర పార్టీలకు ఓటు వేస్తే ఎలాంటి ఫలితముండదన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. ఇతర పార్టీల నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే మీ ముందుకు వచ్చి చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం, వార్డుకౌన్సిలర్ సుజాత, నాయకులు చంద్రశేఖర్ హండే. మల్లేశ్, ప్రవీణ్, కార్యూరి చంద్రమౌళి, జెట్టి చరణ్‌దాస్, చంటక్క, తదితరులు పాల్గొన్నారు.

కారుగుర్తుకే ఓటు వేయండి : మున్సిపల్ చైర్మన్ రాజయ్య

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 29: వచ్చేనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారుగుర్తుకే ఓటువేసి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పాతమంచిర్యాలలోని తన నివాసంలో పలువురు పార్టీ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూడాలని ప్రజలను కోరారు. ప్రజలందరికీ మేలు చేకూరే విధంగా రూపొందించిన మ్యానిఫెస్టోను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు అంకం నరేశ్, పోరెడ్డి రాజు, బీఆర్ఎస్ నాయకులు పల్లపు తిరుపతి, కొండాల్‌రావు, రవీందర్‌రావు, గౌసోద్దీన్, సాగర్ యాదవ్, నాంపల్లి శ్రీనివాస్, పెంట ప్రదీప్, శెట్టి శ్రీనివాస్, రమేశ్‌యాదవ్, ఆరెశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

లక్షెట్టిపేట, అక్టోబర్ 29: లక్షెట్టిపేట మండలం శాంతాపూర్, కొత్త కొమ్ముగూడెం గ్రామాలకు చెందిన సుమారు 100 మంది ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు మంచిర్యాల తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకూ బీఆర్ఎస్‌పార్టీఅండగాఉంటుందని తెలిపారు. కేసీఆర్‌ను మూడోసారిముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేశ్, ప్రధానకార్యదర్శి అనిల్ రెడ్డి, సర్పంచ్ సత్తయ్య, నాయకులు బాకం లచ్చన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ నాయకుల చేరిక..

లక్షెట్టిపేట పట్టణంలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు సుమారు 50 మంది ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలకు మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య తన నివాసంలో ఎమ్మెల్యే తనయుడు విజిత్‌రావుతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు సురేశ్ నాయక్, మెట్టు కల్యాణిరాజు తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్షెట్టిపేట : పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాల టౌన్ : హమాలీవాడలో ప్రచారంలో పాల్గొన్న నడిపెల్లి విజిత్‌రావు

మంచిర్యాల టౌన్ : ఎన్నికల కరపత్రాలు విడుదల చేస్తున్న చైర్మన్ పెంట రాజయ్య, నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న మాజీ సర్పంచ్ రాజేంద్రపాణి

శ్రీరాంపూర్, అక్టోబర్ 29 : శ్రీరాంపూర్ ఏరియా అర్కే 8 కాలనీ భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన కాగితపు రవి ఆనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, కౌన్సిలర్ పూదరి కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే దివాకర్‌రావు అందించిన రూ.5,000లను మృతుడి భార్యకు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సూర్యకుమారి నాయకులు మచ్చ బాబు, రాయినేని సతీశ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

-శ్రీ హనుమదీక్షా సేవా సమితి పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిజీ

ప్రవచనం చేస్తున్న దుర్గాప్రసాద్ స్వామిజీ

హాజీపూర్, అక్టోబర్ 29 : ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అఖిలభారత శ్రీ హనుమదీక్షా సేవా సమితి వ్యవస్థాపకుడు, పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిజీ అన్నారు. ఆదివారం మండలంలోని అనంత శ్రీ కాలనీలో నిర్వహించిన శ్రీనివాస కల్యాణం, కోటి హన్మాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించాలంటే ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని తెలిపారు. హనుమాన్ చాలీసాను పఠించడంతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ధైర్యం వస్తాయన్నారు. 22 జనవరి 2024న అయోధ్యలో శ్రీరామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం ప్రారంభోత్సవానికి ముందు రోజు తిరుపతిలో తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంగణంలో లక్ష మందితో సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించేందుకు గ్రామ గ్రామానా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు గుమ్మి ప్రదీప-రమేశ్ రెడ్డి, పాటు అనంత శ్రీ కాలనీ వాసులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

లక్షెట్టిపేట, అక్టోబర్ 29: విలువైన ఓటు హక్కును ఎలాంటి ఒత్తిడి, ప్రలోభాలకు గురి కాకుండా వినియోగించుకోవాలని ప్రజలకు లక్షెట్టిపేట సీఐ కృష్ణ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రబోర్ ప్రాంతం నుంచి ఊత్కూర్ చౌరస్తా, గాంధీచౌక్, పాతబస్టాండ్ మీ దుగా కవాతు కొనసాగింది. ఈకార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మంజుల, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం ఎస్ఐలు లక్ష్మణ్, ప్రసాద్, సతీశ్, పాల్గొన్నారు.